News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :327 | ఖమ్మం | శుక్రవారం జనవరి 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# నిధుల బదిలీ ఆదేశాలు నావే

- ఇందులో ఎలాంటి దురుద్దేశాలు లేవు
- రేసుతో ఎంత ఆదాయం వచ్చిందనే లెక్కలన్నీ ప్రభుత్వం వద్దనే ఉంటాయ్
- ఫార్ములా-ఈ రేసు కేసు విచారణలో అనిశాకు తెలిపిన కేటీఆర్
- దాదాపు 80 ప్రశ్నలు సంధించిన ఏసీబీ




ఫార్ములా-ఈ రేసు నిర్వహణ కోసం తన ఆదేశాల ప్రకారమే నిధులు మంజూరు చేశారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మాజీ మంత్రి కేటీఆర్ అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు తెలిపారు. మంత్రి హోదాలో తన విచక్షణాధికారం ప్రకారమే నడుచుకున్నానని, సమయాభావం వల్ల అనుమతుల గురించి ఆలోచించలేదని చెప్పారు. ఫార్ములా-ఈ కేసు విచారణలో భాగంగా కేటీఆర్ గురువారం అనిశా ఎదుట హాజరయ్యారు.
వివిధ

వివరాలు 2లో..

## ముగిసిన ఏసీబీ విచారణ...
# ఇది ఒక చెత్త కేసు

- ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ పై ఆరోపణలు
- ఏసీబీ ముందు విచారణకు హాజరైన కేటీఆర్
- దాదాపు ఆరున్నర గంటల పాటు విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్
- కొత్త ప్రశ్నలేమీ అడగలేదని వెల్లడి
- ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని స్పష్టీకరణ




## భూభారతికి
# లైన్ క్లియర్

### ఆమోద ముద్రవేసిన గవర్నర్

- ఇక ధరణి కష్టాలు తీరినట్టే
- వీలైనంత త్వరగా చట్టం తెస్తం
- ప్రజలకు మెరుగైన సేవలందిస్తం
- త్వరలో గ్రామ రెవెన్యూ ఆఫీసర్లు
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు
# ఏసీబీ కోర్టు అనుమతి



- ఈ నెల 13 నుంచి 23 వరకు విదేశాల్లో పర్యటించనున్న రేవంత్
- పాస్ పోర్టును ఆరు నెలల పాటు అప్పగించాలని కోరిన రేవంత్
- రేవంత్ అభ్యర్థనను అంగీకరించిన కోర్టు

వివరాలు 2లో..

## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఛత్తీస్‌గడ్‌లో
# మరో ఎన్‌కౌంటర్


- సుక్మా, బీజాపూర్ జిల్లాల అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- ఉదయం మొదలైన ఎన్‌కౌంటర్
- ఇంకా కొనసాగుతోందని అధికారుల వెల్లడి

వివరాలు 2లో..



## సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

### బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిట



- విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు
- హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి ఏపీకి వస్తున్న ప్రజలు
- విజయవాడలో బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ
- హైదరాబాద్ నుంచి విజయవాడకు భారీగా తరలివస్తున్న ప్రజలు

వివరాలు 2లో..

# ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

- గ్రామస్థాయి ఉద్యోగులకు నెలనెలా జీతాలు
- సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



తెలంగాణలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బకాయిలను పూర్తిగా చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెలనెలా చెల్లించాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండింగు బిల్లులపై చర్చించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి

వివరాలు 2లో..

# స్వదేశీ పరిజ్ఞానంతో విమానాల తయారీపై దృష్టి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



విమానయాన రంగంలో గత పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. వీలైనంత త్వరగా స్వదేశీ పరిజ్ఞానంతో పౌర విమానాన్ని రూపొందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమిట్-2025లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమానికి కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విమానయానం, డ్రోన్ టెక్నాలజీలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

వివరాలు 2లో..

## శంషాబాద్ లో చెరువులపై హైడ్రా ఫోకస్..
## పరిశీలించిన కమిషనర్ రంగనాథ్..



హైదరాబాద్ లో చెరువుల ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపిన హైడ్రా ఇప్పుడు శంషాబాద్ పై ఫోకస్ పెట్టింది. శంషాబాద్ పరిధిలోని చారి నగర్ లో కబ్జాలకు గురైన గొల్లవానికుంట ధర్మోజికుంటను సందర్శించారు హైడ్రా కమీషనర్ రంగనాథ్ 23 ఎకరాలు ఉండాల్సిన చెరువు పూర్తిగా 75% కనిపించకుండా పోయిందని..

వివరాలు 2లో..

## తిరుపతి ఘటన ప్రమాదమా...
## కుట్రా... అనేది విచారణ జరుపుతున్నాం

- తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట
- ఆరుగురు భక్తుల మృతి
- మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఏపీ మంత్రుల బృందం
- ఘటనలో ఎవరి వైఫల్యం ఉందో సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందన్న అనిత

వివరాలు 2లో..





## భక్తులకు సరిపడా
# ఏర్పాట్లేవీ?

- పరిమితికి మించి భక్తులను ఎలా అనుమతించారని ప్రశ్న
- భక్తులు పెరుగుతుంటే ఏం చేస్తున్నారని మండిపాటు
- పద్ధతి ప్రకారం పని చేయాలని హెచ్చరిక
- తమాషా అనుకోవద్దని సీరియస్ వార్నింగ్

వివరాలు 2లో..

## ఇది ప్రభుత్వం చేసిన తప్పు...
# ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఇవ్వండి

- తిరుపతిలో తొక్కిసలాట
- స్విమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన జగన్
- ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని డిమాండ్

వివరాలు 2లో..



# భూభారతికి లైన్ క్లియర్

భూ భారతి చట్టానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామన్నారు. సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టం అమలు చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం వ్యక్తిగత స్వార్థం కోసం రెవనెన్యూ చట్టాన్ని ఛిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు పొంగులేటి. తెలంగాణలో భూ సమస్య లేని గ్రామం లేదన్నారు. రెవెన్యూ పాలన చూసేందకు ప్రతీ గ్రామానికో అధికారిని నియమిస్తామని తెలిపారు పొంగులేటి. తెలంగాణ భూ భారతి (భూ హక్కుల చట్టం)%-%2024 బిల్లుకు 2024 డిసెంబర్ 20న అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే..

**భూ భారతి బిల్లులోని ప్రధానాంశాలు..**

అనుభవదారుడి వివరాలు కూడా రెవెన్యూ రికార్డులో నమోదు కానున్నాయి. అనుభవదారుడికి ఈ చట్టం రక్షణగా నిలుస్తుంది. ప్రస్తుత ధరణి చట్టంలో ఈ అవకాశం లేదు. ధరణిలో ఉన్న తప్పులను సవరించడానికి, భూమి ఉండి కూడా కొత్త పాస్ పుస్తకాలు రాని వాళ్లకు (పార్టు- బీ కేసులకు 18 లక్షల ఎకరాలు ) రికార్డులకు ఎక్కించి పాస్ పుస్తకాలను ఇచ్చే విధంగా కొత్త చట్టం రూపొందించారు.

ఈ తరహా భూ సమస్యలను పరిష్కరించడానికి లేదా ఈ పని చేయడానికి లేదా సరి చేయడానికి తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం కల్పిస్తారు.

ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డును పూర్తిగా ప్రక్షాళన చేసిన తర్వాతనే కొత్త చట్టం కింద రికార్డును నమోదు చేస్తారు. అప్పటివరకు ఇప్పుడున్న ధరణి రికార్డు తాత్కాలికంగానే కొనసాగుతుంది. ప్రక్షాళన చేసి కొత్త రికార్డును రూపొందిస్తారు. భవిష్యత్తులో భూ సర్వేను కూడా చేసి రికార్డును రూపొందించుకునే అవకాశం కల్పించనున్నా రు. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్ జరిగి పాస్ పుస్తకం వస్తుంది. ఒకవేళ ఏదైనా తప్పు జరిగితే అప్పీల్ చేసుకునే అవకాశం కూడా కొత్త చట్టం కల్పిస్తుంది. భవిష్యత్తులో భూవివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే చేయించి శాశ్వతంగా పరిష్కరించే విధానం అందుబాటులోకి వస్తుంది.

మ్యుటేషన్‌కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుంది. పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ ఉంటుంది. దీంతో సరిహద్దు వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదు.

వారసత్వ భూములకు నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి. ఇంతకు ముందు ఎలాంటి విచారణ లేకుండానే జారీ చేయడం అన్నదమ్ముల మధ్య, కుటుంబాలలో వివాదాలకు దారితీసింది. ఇక నుంచి ఈ పరిస్థితి ఉండదు.13బీ, 38ఈ, ఓఆర్‌సీ, లావుని పట్టా వంటి మార్గాల్లో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు పొందే అవకాశం పాత చట్టంలో లేదు. వీరందరికీ కూడా పాస్ పుస్తకాలను ఆర్డీవో ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తుంది.

సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న సుమారు 9 లక్షల పైగా ఉన్న సన్న, చిన్న కారు రైతులకు ఈ చట్టం పరిష్కారం చూపుతుంది. పాత చట్టంలో ఈ అవకాశం లేదు. 2020 నవంబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభించనుంది.

గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డును ఈ చట్టం కల్పిస్తుంది. భూ సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కారం కానున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ, ప్రత్యేకంగా భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు జరుగనుంది. అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి వీటి సంఖ్యపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఏ విధమైన భూ సమస్యలున్నా కోర్టులకు వెళ్లకుండా జిల్లా స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుంది.

ఏ రైతైనా ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో అప్పీల్ చేసుకోలేని పరిస్థితి ఉంటే, అలాంటి వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది.

గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా ప్రైవేట్ లో బంధించింది. ఇప్పుడు భూ-భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తారు.

ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుని శిక్షించేలా కొత్త చట్టంలో నిబంధనలున్నాయి.

ధరణిలో 33 మాడ్యూళ్లు (ఆప్షన్స్) ఉండగా.. ఇప్పుడు దాన్ని ఆరు మాడ్యూళ్లకు కుదించారు.

రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ ఆఫీసుల్లో భద్రపరుస్తారు.

ధరణిలో రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ లేదు. ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో తెలియని పరిస్థితి. ఇప్పుడు కొత్త చట్టం అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేస్తుంది.

# నిధుల బదిలీ ఆదేశాలు నావే

- మొదటి పేజి తరువాయి

అంశాల గురించి అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. రేసు నిర్వహణకు సంబంధించి నిధుల బదిలీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఏసీబీ.. నిందితులను విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఏ-1గా ఉన్న కేటీఆర్ వాస్తవానికి సోమవారమే విచారణకు హాజరుకావాల్సి ఉంది. వెంట తన న్యాయవాదులను అనుమతించలేదన్న కారణంగా ఆయన అర్ధాంతరంగా వెనుతిరిగారు. దాంతో అదే రోజు అనిశా అధికారులు ఆయనకు మరోమారు నోటీసులు ఇచ్చారు. ఆ ప్రకారం గురువారం ఆయన ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని అనిశా ప్రధాన కార్యాలయం చుట్టుపక్కల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాన రహదారి నుంచి కార్యాలయంలోకి వెళ్లే దారి వద్ద బ్యారికేడ్లు పెట్టి కేటీఆర్ వాహనాన్ని మాత్రమే అనుమతించారు. రాకపోకలపై ఆంక్షలు పెట్టారు. పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పది గంటలకు సరాసరి తన న్యాయవాదితో కలిసి అనిశా కార్యాలయంలోకి వెళ్లిన కేటీఆర్‌ను జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ ఆధ్వర్యంలోని బృందం ప్రశ్నించింది.

**విచారణ అంతా ప్రధానంగా అనుమతులు లేకుండా నిధుల చెల్లింపుపైనే...**

మంత్రి మండలి అనుమతి లేకుండా పన్నులతో కలిపి సుమారు రూ.55 కోట్లు ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు చెల్లించారని, విదేశీ సంస్థకు నిధులు చెల్లించేటప్పుడు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) అనుమతి కూడా తీసుకోలేదనేవి ఈ కేసులో అభియోగాలు. విచారణ అంతా ప్రధానంగా అనుమతులు లేకుండా ఎఫ్ఈవోకు నిధుల చెల్లింపుపైనే జరిగినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయంగా రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్న ఉద్దేశంతోనే రేసు నిర్వహణ తలపెట్టామని, తొలి రేసుకు స్పాన్సర్‌గా వ్యవహరించిన ఏస్ నెక్స్ట్‌జెన్ రెండో రేసు నిర్వహణ నుంచి వైదొలగడంతో ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకుందని కేటీఆర్ చెప్పినట్లు సమాచారం. కొత్త స్పాన్సర్‌ను వెతికేందుకు సమయం లేకపోవడంతో హెచ్ఎండీఏ నుంచి నిధులు మంజూరు చేశామని, తన ఆదేశాల ప్రకారమే ఇది జరిగిందని, ఇందులో ఎలాంటి దురుద్దేశాలు లేవని, ఎక్కడా అవినీతి జరగలేదని వివరించినట్లు తెలిసింది. మంత్రిమండలి ఆమోదం తీసుకోవాలన్న నిబంధన ఎందుకు పాటించలేదనే ప్రశ్నకు అత్యవసర పరిస్థితుల్లో ఇలా చేయడం మామూలేనని చెప్పినట్లు తెలుస్తోంది. రేసు నిర్వహణ ద్వారా ప్రభుత్వానికి ఏయే మార్గాల్లో ఎంత ఆదాయం వచ్చిందనే ప్రశ్నకు ఆ లెక్కలన్నీ ప్రభుత్వం వద్దనే ఉంటాయని బదులిచ్చినట్లు సమాచారం. ఒప్పందానికి విరుద్ధంగా స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలిగిన ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని అడగ్గా... చర్యలకు ఉపక్రమించేలోపు ఎన్నికలు వచ్చాయని, ఆ తర్వాత ప్రభుత్వం మారడటంతో తమ చేతుల్లో లేకుండా పోయిందని కేటీఆర్ వెల్లడించినట్లు తెలుస్తోంది.

**దాదాపు 80 ప్రశ్నలు...**

ఇదే కేసులో అప్పటి ఎంఏయూడీ నాటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను బుధవారం అనిశా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆయన చెప్పిన విషయాలను అధికారులు కేటీఆర్ వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. మధ్యలో గంట భోజన విరామం మినహా సాయంత్రం ఐదు గంటల వరకూ దాదాపు 80 ప్రశ్నలు అడిగారు. అవసరమైతే మళ్లీ రావాల్సి ఉంటుందని చెప్పారు.

**డీసీపీతో వాగ్వాదం**

విచారణ పూర్తి చేసుకొని ఏసీబీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కేటీఆర్ అక్కడ ఉన్న మీడియాతో మాట్లాడటం మొదలుపెట్టడంతో తోపులాట జరిగింది. ట్రాఫిక్ స్తంభించిపోతుందని, మీడియా పాయింట్‌కు వెళ్లాలని అక్కడే ఉన్న డీసీపీ విజయ్‌కుమార్ సూచించారు. 'నేను మాట్లాడుతుంటే మీకెందుకు భయం' అంటూ ప్రశ్నించిన కేటీఆర్.. ఆ తర్వాత అక్కడ నుంచి వెళ్లిపోయారు. పార్టీ కార్యాలయానికి వెళ్లే వరకూ కార్యకర్తలు, నాయకులు ఆయనను అనుసరించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

# భక్తులకు సరిపడా ఏర్పాట్లేవీ?

శ్రీ వేంకటేశ్వరస్వామి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తిరుపతికి చేరుకున్న సీఎం తొక్కిసలాట ఘటన జరిగిన కేంద్రాలను మంత్రులతో కలిసి పరిశీలించారు. బైరాగిపట్టెడలోని ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం, సమీపంలోని భక్తులను తరలించిన పద్మావతి పార్క్, అందులో చేపట్టిన ఏర్పాట్లు చూశారు. ఘటన ఎలా జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల తీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తిరుపతిలో టోకెన్ల పంపిణీ విధానం ప్రవేశపెడితే, దాన్నే నేటికీ ఎందుకు కొనసాగిస్తున్నారని ఈవో శ్యామలరావును ప్రశ్నించారు. మిమ్మల్ని నియమించిందే భక్తుల ఇబ్బందులు తీర్చేందుకు కదా అని నిలదీశారు. టికెట్ల పంపిణీలో భక్తుల ఇక్కట్లు, ప్రమాదం జరిగిన చోట అంబులెన్సుల ఏర్పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో లోటుపాట్లను ప్రస్తావిస్తూ తితిదే జేఈవో గౌతమి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తితిదే పరిపాలనా భవనంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఉన్నతాధికారులతో సమీక్షించారు.

**జేఈవో గౌతమిపై ఆగ్రహం..**

జేఈవోగా ఉన్న గౌతమి నాటి వైకాపా పాలకులకు అనుకూలంగా వ్యవహరించారు. దీంతో అనంతపురం కలెక్టర్‌గా ఉన్న ఆమెను నాటి ఎన్నికల కమిషన్ గత ఏడాది ఏప్రిల్‌లో తితిదే జేఈవోగా బదిలీ చేసింది. వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెను ఇక్కడి నుంచి బదిలీ చేస్తారని అందరూ భావించారు. గౌతమి మాత్రం అదే పదవిలో కొనసాగుతున్నారు. తాజాగా తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ జారీ కేంద్రాల బాధ్యతను తితిదే ఈవో ఆమెకు అప్పగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కేంద్రాల వద్దకు వస్తున్నా ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వలేదని సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని భావించినప్పుడు టోకెన్ల జారీ ప్రక్రియను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మొత్తంగా తిరుపతిలోని వివిధ కేంద్రాల్లో జరిగిన ఘటనలకు ఆమెను బాధ్యురాలిగా చేస్తూ బదిలీ చేశారు.

**ఐపీఎస్‌లపై..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుపతి ఎస్పీగా సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వోగా శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటను నిరోధించడంలో వీరు విఫలమైనట్లు చంద్రబాబు భావించారు. తిరుపతి ఎస్పీ క్షేత్రస్థాయిలో పోలీసులను,.. సీవీఎస్‌వో తితిదే విజిలెన్స్ సిబ్బందిని అప్రమత్తం చేయడంలో విఫలమయ్యారని అనుకున్నారు. దీంతో వీరిద్దరినీ తక్షణమే బదిలీ చేస్తున్నట్లు ప్రకటించారు.

**తీవ్రంగా పరిగణించిన సీఎం**

తొక్కిసలాట ఘటనను సీఎం తీవ్రంగా పరిగణించి పలువురిపై చర్యలు తీసుకున్నారు. సస్పెన్షన్ వేటు పడిన క్రైం డీఎస్పీ రమణకుమార్ గతంలో ఎస్సీ, ఎస్టీ విభాగంలో పనిచేశారు. ఆయన ఎక్కువ కాలం లూప్‌లైన్‌లోనే బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. బుధవారం బైరాగిపట్టెడ వద్ద భక్తులను పార్కులోకి అనుమతించడంతోపాటు గేటు తెరిచే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల ఐదుగురు మరణించినట్లుగా అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. దీంతో ఘటనకు ఆయన్ను బాధ్యుడిగా చేస్తూ సస్పెండ్ చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. అదేవిధంగా ఆ టోకెన్ జారీ కేంద్రానికి తితిదే తరఫున బాధ్యుడిగా ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి సైతం అక్కడ జరుగుతున్న పరిణామాలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించకపోవడం కూడా ఇందుకు కారణమని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఆయనపైనా సస్పెన్షన్ వేటు పడింది.

# ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

- మొదటి పేజి తరువాయి

దాదాపు 1.26 లక్షల ఉపాధి పనులు జరిగాయని.. వీటికి సంబంధించిన మొత్తం బిల్లులను చెల్లించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి ప్రతినెలా రూ.116 కోట్ల జీతాలు చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇకపై వేతనాలు ఏమాత్రం ఆలస్యం కాకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని, ప్రతినెలా ఒకటో తేదీన గ్రీన్ ఛానల్‌లో వీరికి జీతాలు చెల్లించాలని సీఎం చెప్పారు. కేంద్రం నుంచి పంచాయతీలకు విడుదలయ్యే నిధులు ఎప్పటికప్పుడు గ్రామాల అభివృద్ధికి కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకాల ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రాబట్టుకోవాలని రేవంత్ అధికారులకు సూచించారు.

**స్థానిక ఎన్నికలపైనా చర్చ**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపైనా ముఖ్యమంత్రి రేవంత్ చర్చించినట్లు తెలిసింది. ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా, డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావుల ద్వారా కులగణన సమాచారంపై ఆరా తీసినట్లు సమాచారం. పంచాయతీరాజ్ సంచాలకురాలు సృజనతో ఎన్నికల సన్నద్ధత గురించి మాట్లాడారు.

## స్వదేశీ పరిజ్ఞానంతో విమానాల తయారీపై దృష్టి

- మొదటి పేజి తరువాయి

డ్రోన్ల తయారీలో అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్లలో పీఎల్ఐ పథకం కింద రూ.120 కోట్లు వెచ్చించిందన్నారు. 'డ్రోన్ల తయారీకి ఓర్వకల్లు సమీపంలో భూమి సిద్ధంగా ఉంది. అక్కడ డ్రోన్ హబ్‌ను తీర్చిదిద్దనున్నాం. విమానయాన రంగంలో ఆవిష్కరణలను ఆహ్వానిస్తున్నాం. ఉత్తరాంధ్రలో సాంకేతికతతో సంబంధమున్న ప్రాజెక్టులు, అంశాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకుంటున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖను టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు' అని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, మెడ్‌టెక్ జోన్ సీఈవో జితేంద్ర శర్మ, ఎస్టీపీఐ అదనపు డైరెక్టర్ సురేశ్ బాతా, ఏపీడీటీఐ కన్వీనర్ శ్రీధర్ కొసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రభుత్వం చేసిన తప్పు... ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఇవ్వండి

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద నిన్న రాత్రి జరిగిన తొక్కిసలాటలో గాయపడిన వారిని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారికి తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. జగన్ స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స తీరుతెన్నులపై ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది ప్రభుత్వం చేసిన తప్పు అని, ప్రభుత్వ తప్పిదం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు. ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు ప్రభుత్వం కారణంగానే గాయాలపాలయ్యారు కాబట్టి, వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని అన్నారు. వారు కోలుకున్నాక ఇంటికి పంపించేటప్పుడు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇచ్చి పంపించాలని జగన్ పేర్కొన్నారు.

## మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టు లు, భద్రతా దళాల మధ్య గురువారం మరో ఎన్‌కౌంటర్ జరుగు తోంది. సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరుగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మూడు దళాల భద్రతా సిబ్బందితో కూడిన ఒక జాయింట్ టీమ్ యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపడుతోందని, ఈ క్రమంలో గురువారం ఉదయం కాల్పులు మొదలయ్యాయని తెలిపారు. డీఆర్‌ఎస్ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ చేపట్టారని వివరించారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, తదుపరి సమాచారం అందాల్సి ఉందని అధికారి పేర్కొన్నారు.కాగా, నవంబర్ నెల నుంచి ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. నక్సల్స్‌కు గట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అయితే, ఈ ఎన్‌కౌంటర్లకు ప్రతీకారంగా మావోయిస్టులు ఇటీవల భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న ఓ వాహనాన్ని ఐఈడీతో పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 2026 నాటికి నక్సల్స్ రహిత్ దేశాన్ని ఆవిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనింది. ఈ క్రమంలో యాంటీ నక్సలైట్ ఆపరేషన్లు విస్తృతంగా జరుగుతున్నాయి.

## తిరుపతి ఘటన ప్రమాదమా... కుట్రా... అనేది విచారణ జరుపుతున్నాం

తిరుపతి తొక్కిసలాట ఘటనలో మృతి చెందినవారి కుటుంబ సభ్యులను ఏపీ మంత్రుల బృందం ఈ మధ్యాహ్నం పరామర్శించింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ఘటన ప్రమాదమా, లేక ఇందులో ఏదైనా కుట్ర కోణం ఉందా? అనేది విచారణ జరుపుతున్నామని వెల్లడించారు. తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితులకు ఎవరి వైఫల్యం కారణం అనేది సీసీ కెమెరా ఫుటేజి ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ ఘటనకు కారకులు ఏ స్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని అని త స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని తెలిపారు.

## సంక్రాంతి పండుగకు సొంతళ్లూకు పయనమవుతున్న ప్రజలు...

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వడంతో, ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి తెలుగు వారు కుటుంబాలతో సొంతూళ్లకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో, ఏపీలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విజయవాడలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. నగరంలోని నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో విపరీతమైన రద్దీ నెలకొంది. ముఖ్యంగా, హైదరాబాద్ నుంచి విజయవాడకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. కోస్తా జిల్లాలకు, ఉత్తరాంధ్రకు వెళ్లేవారు ఎక్కువమంది ఉండడంతో అధికారులు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు 114 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని అధికారులు తెలిపారు. అటు, ప్రయాణికుల తాకిడితో రైల్వే శాఖ కూడా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి

తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతించింది. ఈ నెల 13 నుంచి 23వ తేదీ వరకు రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్ లకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తన పర్యటనకు అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన కోర్టు ఆయన పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. కేసు నేపథ్యంలో ఆయన తన పాస్ పోర్టును ఏసీబీ కోర్టుకు అప్పగించారు. విదేశీ పర్యటనల నేపథ్యంలో తన పాస్ పోర్టును ఆరు నెలల పాటు తనకు అప్పగించాలని కోర్టును కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన కోర్టు... జులై 6వ తేదీ లోగా పాస్ పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

## శంషాబాద్ లో చెరువులపై హైడ్రా ఫోకస్.. పరిశీలించిన కమిషనర్ రంగనాథ్..

- మొదటి పేజి తరువాయి

ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు కమిషనర్ రంగనాథ్.రెండు మూడు రోజుల్లో పరిశీలించి కబ్జాకు గురైన కుంటలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు కమిషనర్ రంగనాథ్. కబ్జా చేసిన వ్యక్తులకు వెంటనే నోటీసులు అందజేసి అక్రమా లను తొలగించాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్. మరో రెండు రోజుల్లో తిరిగి ఈ ప్రదేశాన్ని సందర్శిస్తానని తెలిపారు.ధరణి పోర్టల్ లో శంషాబాద్ విలేజ్ పేరు లేకపోవ డంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆశ్చర్యానికి గురైన రంగనాథ్, ఈ అంశాన్ని పరిశీలిస్తానని తెలిపారు. చెరువులు, కుంటలు ఈ స్థాయిలో పూర్తిగా కబ్జాలకు గురైయ్యేంతవరకు అధికారులు తిరిగి చూడకపో వడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు రంగనాథ్. సరైన చర్యలు తీసుకోకపోతే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు కమిషనర్ రంగనాథ్.

## జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహా పోస్టరు ఆవిష్కరణ.

• జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ రావుఫ్ సమక్షంలో.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,తెలంగాణకు ప్రజలకు మొట్టమొదటి ఫ్లోరైడ్ లేని నీటిని అందించిన సుజల దాత అభినవ వివేకానంద,యువజన సంఘాల వారిది భువనగిరి ముద్దుబిడ్డ, స్వర్గీయ జిట్ట బాలకృష్ణారెడ్డి కాశ్య విగ్ర ఆవిష్కరణ మహోత్సవం ఈనెల 12 భువనగిరిలో అమరవీరుల స్తూపం ప్రక్కన ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా, జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య ఆవిష్కరణ జరుగుతుందని జిల్లా మైనార్టీ సెల్ నాయకులు,జిట్టా అభిమాని మహమ్మద్ రాహుప్ మీడియా ద్వారా తెలిపినారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ కంకల కిష్టయ్య చిలుగూరి సత్తిరెడ్డి శ్రీను సాయిని యాదగిరి కొండూరు సత్తయ్య బత్తిని రవి శీలం స్వామి మచ్చగిరి కలిసి విగ్ర ఆవిష్కరణ పోస్టర్ ను విడుదల చేశారు,

## ఏసీబీకి చిక్కిన మైనార్టీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

• ఇల్లెందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ దాడులు
• రెండు వేలు లంచం తీసుకున్న ప్రిన్సిపాల్, అటెండర్ అరెస్ట్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 09,** భద్రాద్రికొత్తగూడెం ఇల్లందు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏసీబీ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. రూ. 2 వేలు లంచం తీసుకుంటూ ఉండగా మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అదే పాఠశాలలో పని చేసే అవుట్ సోర్సింగ్ టీచర్ సంధ్యారాణి వద్ద రూ.2 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా ఏసీబి డియస్పి రమేష్ బృందం పట్టుకున్నారు. అవుట్ సోర్సింగ్ టీచర్ జీతం ఇవ్వాలంటే పదివేల రూపాయలు లంచం ఇవ్వాలని ప్రిన్సిపాల్ డిమాండ్ చేయడంతో, రూ. రెండువేలకు ఒప్పుకోవడంతో ఏసీబి అధికారులను అవుట్ సోర్సింగ్ టీచర్ ఆశ్రయించారు. టీచర్ వద్ద రూ. రెండు వేలు తీసుకుంతండగ ఏసీబి అధికారులు ప్రిన్సిపాల్ కృష్ణ, అటెండర్ రామకృష్ణను అరెస్టు చేశారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు సండ్రుగు శ్రీకాంత్



**జనవరి 09 ( సి కె న్యూస్ )చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల్ బి కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త పాలేటి మహిపాల్ గారి తల్లి పాలేటి లక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట లికాంగ్రెస్ నాయకుడు సండ్రుగు శ్రీకాంత్ 50'/.కిలోల బియ్యం .అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో లిసాయికుమార్ గౌడ్. తోయేటి కృష్ణ. గ్రామ అధ్యక్షుడు బేగరి రమేష్ బేగరి నర్సిములు బేగరి ప్రశాంత్ పాలేటి శ్రీనివాస్ పాలేటి రాము పాలేటి మత్తడి సిమన్ రవి పాలేటి ప్రశాంత్ గడ్డం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ సందర్భంగా రాత్రిపూట పెట్రోలింగ్ ను పెంచిన వన్ టౌన్ పోలీసులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 09 :** రాత్రి 10:00 దాటిన తర్వాత ఎవరైనా గాని అనవసరంగా రోడ్లమీద తిరిగితే చట్టపరంగా చర్య తీసుకుంటామని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి డి బాబు తెలియజేసినారు. బుధవారం రాత్రి అనవసరంగా రోడ్లమీద తిరిగి తాగిన వ్యక్తుల మీద సుమారు పదిమంది మీద కేసులు నమోదు చేయడం జరిగింది.

# ఖమ్మం లో సింతేటిక్ ట్రాక్ కొరకు మంత్రి కి విన్నపం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం లో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు సింతేటిక్ ట్రాక్ నిర్మాణం కొరకు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి అథ్లెటిక్స్ లో జిల్లా ప్రాధాన్యత ను వివరిస్తూ ఇంకా మంచి ఫలితాలు కొరకు సింతేటిక్ ట్రాక్ అవష్యాకత గురించి విన్నపం ఇవ్వటం జరిగినది దీనికి శానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు తప్పకుండ త్వరలోనే సింతేటిక్ ట్రాక్ పనులు సర్దార్ పటేల్ స్టేడియం లో చేపట్టేవిధంగా కలెక్టర్ కి చెప్పుతానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో నున్న రాధాకృష్ణ సత్యం పుల్లయ్య జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు కోచ్ గౌస్ అథ్లెటిక్స్ శిక్షణ పొందూచున్న క్రీడాకారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు



## వాసుపల్లి సమక్షంలో పీతల వాసు జన్మదిన వేడుకలు

• మహిళలకు చీరల పంపిణీ

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 09 :** దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పీతల వాసు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ సౌత్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆశీల మెట్ట కార్యాలయంలో గురువారం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పీతల వాసుకి సాలువా కప్పి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. కేక్ కటింగ్ అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు కార్యక్రమంలో సౌత్ సోషల్ మీడియా అధ్యక్షుడు బెవర మహేష్, వైసీపీ సీనియర్ నాయకులు బొండాడ వెంకటరావు, కొండ్రు సతీష్, ఉరుకుటి శివ పండు, రాష్ట్ర మాజీ కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ సన్నల రవీంద్ర భరత్, బీసెట్టి ప్రసాద్, శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త కంటుముచ్చు సాగర్, తాడి రవితేజ, బైబోడి శివకుమార్, గొర్రెపాటి శివ, పీతల సాయి, గొలగాని మధు, ముగడ రాజేష్, లీల రాజు, పీతల ఉమా మహేష్, గండి వలస పెంటయ్య, వెంకటలక్ష్మి, చింతకాయల వాసు, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాలీ ఓనర్స్, డ్రైవర్స్ కి అవగాహన కార్యక్రమం.



పాల్వంచ డి బీమ్ సింగ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), జనవరి 09,** 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవముల లో భాగంగా గురువారం డి బీమ్ సింగ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఆర్టిఏ చెక్ పోస్ట్ పాల్వంచ) ఆధ్వర్యంలో పాల్వంచ లో ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డ్రైవర్స్ కు పలు సూచనలు సలహాలు అందించారు. వాహనం నడిపేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు మరియు నియమాలను, ట్రాఫిక్ రూల్స్ ను వారు వివరించారు. రోడ్డు మీద వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. దీని ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి . ఉమర్ ఫరూక్, కానిస్టేబుల్ నవీన్, మరియు డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్, ఉపాధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రెటరీ యాకోబ్ రెడ్డి పాల్గొన్నారు.

## అల్లిపురం వెంకటేశ్వర స్వామికి వైకుంఠ ఏకాదశి శోభ

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 09 :** అల్లిపురం శ్రీ వెంకటేశ్వర మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు, ఉత్తర ద్వార దర్శనం ఘనంగా జరుగుతుందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి.రమాబాయి తెలిపారు. శుక్రవారం తెల్లవారుఝామున ఒంటిగంట నుండి ఆరాధన, నివేదన, తిరుప్పావై సేవా కాలం, ధనుర్మాస అర్చనలు, నీరాజన మంత్రపుష్పం పల్లకి సేవ, ఉదయం 3 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, శ్రీ స్వామివారి మండపంలో ప్రథమ అర్చన, సహస్రనామార్చన ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు మళ్లీ సహస్రనామార్చన జరుగుతుందని పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదశి వేడుకలు ఉత్తర ద్వారదర్శనం సంబరాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శనివారం కూడారై ఉత్సవం, 12న గోదాదేవి,శ్రీ స్వామి వారిని కళ్యాణ దంపతులుగా అలంకరణ,13న భోగి పండుగ సందర్భంగా గోదాదేవి కళ్యాణం, 14న మకర సంక్రాంతి వేడుకలు, 15న కనుమ పండగ సందర్భంగా తిరువీధి మహోత్సవం,16న ముక్కనుమ సందర్భంగా పరస మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లోభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రామబాయి విజ్ఞప్తి చేశారు.



## భక్తులు వద్ద ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేయొద్దు.

• భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,** భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణాలకు ముప్పు తప్పే అవకాశం ఉంటుందని తప్పకుండా అందరూ హెల్మెట్ ధరించి, భారీ వాహనాలు నడిపేటి వారు సీటు బెల్టు ధరించి ప్రయాణాలు సాగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు సూచనలు పాటిస్తూ ప్రయాణాలు కొనసాగించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దక్షిణ అయోధ్యగా పేరు పొందినటువంటి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు గుడి అడ్రస్సు, పర్ణశాల వెళ్ళు వారికి, పాపికొండలు వెళ్ళు వారికి, భద్రాచలం పరిధిలో గల చార్జీల వివరాలు తెలియజేస్తూ, రేట్ల పట్టిక విడుదల చేయడం జరిగినది ఈ క్రమంలో అధిక ధరలు వసూలు చేయరాదని ఆటో డ్రైవర్లకు, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘ వెంకట పుల్లయ్య సూచనలు చేశారు...

రవాణా శాఖ 36వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా యూనిట్ ఆఫీస్ భద్రాచలంలో లైసెన్సుల కోసం, వాహన రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చినవారికి అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు వినియోగించాలని భద్రత నిబంధనలు పాటించాలని, కారు ఓనర్లకు, టు వీలర్ యజమానులకు ఆటో డ్రైవర్లకు సూచనలు చేశారు.




## ఎస్ జీ టీ యు క్యాలెండర్ ని ఆవిష్కరించిన చేగుంట మండల విద్యాధికారి నీరజ




**జనవరి 09 (సీ కే న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండల వనరుల కేంద్రం లో ఎస్ జి టీ యు క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి నీరజ, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు జింక అశోక్,జిల్లా కోశాధికారి శ్రీనివాస్,మండల బాధ్యులు రాజశేఖర్, నరేష్, రాజశేఖర్, రంజిత్, రామచంద్రం, రాధవేంద్ర ప్రసాద్, నాగరాజు , కిషన్, రమేష్ , వసంత, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మ కు అర్ధక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచుల పొర్లం అధ్యక్షుడు శ్రీనివాస్



**జనవరి 09 ( సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి రామచంద్ర%శీ% మరణించిన విషయం తెలుసుకొన్ని చేగుంట తాజా, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటూనంటూ తన వంతుగా రామచంద్రం దశదినకర్మ కోసం 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచి కట్ల శ్రీనివాస్, సోమ వెంకటేష్, మాజీ వార్డ్ మెంబెర్ రాజేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## కంటి ఆపరేషన్స్ కు 42 మందిని పంపించే వాహనాని కి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** మారుతి నర్సింగ్ కళాశాల వద్ద 42 మందికి కంటి చూపు ఆపరేషన్స్ కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి హైదరాబాద్ క వెళ్ళే వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు, లయన్ జి. శివ శంకర్ రావులు. ఇప్పటి వరకు 742 మందినీ కంటి ఆపరేషన్లు చేయుట కు పంపగా 736 మందికి కంటి ఆసుపత్రి లో ఆపరేషన్స్ విజయవంతం గా నిర్వహించి అందరికీ కళ్లజోళ్లు జిల్లా కలెక్టర్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయటం జరిగినది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కళాశాల, లయన్ క్లబ్ మరియు వాసవి క్లబ్ యూఎస్ఏ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్ర్యమాని కి ఎంతో శ్రమించి విజయ వంతం చేయటం లో తనదైన ముద్రను వేశారు లయన్ డాక్టర్ యెస్ ఎల్. కాంతా రావు, అధ్యక్షులు, రెడ్ క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లయన్ వేగి సూర్య నారాయణ స్టేట్ రెడ్ క్రాస్ కౌన్సిల్ మెంబర్, సీతారాం రెడ్డి, సెక్రటరీ, నర్సింగ్ స్టాఫ్ ,విద్యార్థినులు మరియు కంటి ఆపరేషన్ కొరకు వెళ్ళే వారి బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతా రావు మాట్లాడుతూ 742 మందికి నేత్రదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అదేవిదంగా ఈ కార్యక్రమాని కి సహకరించి న అందరికీ కృతజ్ఞతలు తెలియ చేసారు.

# అన్నం సేవలు అజరామరం






**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంతినగర్ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ను ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా బాంధవుడు , అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అతిథిగా విచ్చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్ డీఐఈఓ రవిబాబు మాట్లాడుతూ మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా ఎందరికో అన్నం ఫౌండేషన్ తరపున సేవలు అందిస్తూ , ఎన్నో అనాథ శవాలకు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి అనాధాశ్రమం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న అన్నం శ్రీనివాసరావు సేవలు ప్రభుత్వం గుర్తించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పుస్తకంలో వారి గురించి ముద్రించటం నిజంగా అభినందనీయం అని పేర్కొన్నారు . అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ తన తల్లిదండ్రుల యొక్క ఆశీస్సులతో ఈ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి అనే దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా , సమాజం పట్ల అవగాహనతో మెలగాలని కోరారు . ఇదే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులలో అన్నం ఒక ఫ్రంట్ లైన్ వారియర్ గా నిలుచుని సాహసోపేతమైనటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు . వారి సేవలను గుర్తించి కళాశాల తరుపున అన్నం శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించుకొనుట జరిగింది . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శాంతినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి , ఇన్చార్జి డాన్ బోస్కో , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

## ప్లాస్టిక్ తో పర్యావరణానికి ముప్పు కందుల నాగరాజు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 09 :** నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యత అని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తెలిపారు.

32వ వార్డులో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో కందుల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో ముప్పు పొంచి ఉందన్నారు.. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉత్ప న్నమవుతున్నప్పటికీ ఇటు వినియోగదారులు గానీ, అటు అధికారులు గానీ గట్టిగా పట్టించుకోవడం లేదన్న విమర్శలకు తావిస్తోందని చెప్పారు. 20 మైక్రాన్ల కంటే తక్కువ కెపాసిటీ గల ప్లాస్టిక్ కవర్లపై ప్రభుత్వం నిషేధం విధించిందని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను వాడడం ద్వారా కేన్సర్ ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ప్రబలే అవకాశముందని వైద్యులు స్పష్టంగా చెప్తున్నారని పేర్కొన్నారు. అయినా ఎవరి చెవికీ ఎక్కకపోవడం దురదృష్టకరం. అన్నిచోట్లా 20 మైక్రాన్ల కంటే తక్కువ కెపాసిటీ గల ప్లాస్టిక్ కవర్ల వాడకం యథే చ్ఛగా జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు కూడా విస్తృతంగా దాడులు నిర్వహించడంతో చాలావరకు అదుపులోకి వచ్చిందని చెప్పారు.
అయితే కొందరు వ్యాపారుల ద్వారా
మళ్లీ యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వాడకం జరుగుతున్నదని అన్నారు.
దీంతో ప్లాస్టిక్ కవర్ల వినియోగం రెట్టింపు అయిందన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా నిషేధిత కవర్ల వాడకంపై కఠిన వైఖరి అవలం బించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ కాశీరావు ,అడ్మిన్ సెక్రెటరీ జి.శ్యామలరావు,వెల్ఫేర్ సెక్రెటరీ జ్యోతి, ప్లానింగ్ సెక్రెటరీలు ఆర్.రాజేష్, ఏ.సాయి ప్రతాప్, మహిళా పోలీసులు జె. శ్రీ లక్ష్మీ, శానిటేషన్ సెక్రెటరీలు శశి బాల, పవన్, క్రితి, చిరంజీవి, ఆర్.పి.రాణి తదితరులు పాల్గొన్నారు.

## శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ చేయూత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 09,** చర్ల లోని ఎం గాయత్రి కి చెందిన ఒక నెల శిశువుకు శస్త్ర చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ చేయూత నందించింది. ఆ శిశువుకు అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 15000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజును కోరారు. ఈ క్రమంలో శిశువు తండ్రి దుర్గారావు కు ఇందుకు సంబంధించిన చెక్కును చర్ల సీఐ రాజు వర్మ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు వర్మ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఈ సేవను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## సుంకిశాలలో మెగా గ్యాస్ యజమాన్యం కార్మికుల హక్కులను కాల రాస్తుంది.

**కార్మికులతో చర్చలు జరిపే వరకు నిరవధిక సమ్మె ఆగదు.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మెగా సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే కార్మికులు నిరవధిక సమ్మె ప్రారంభించినారు. మీడియాతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి కంపెనీలో వర్కర్ గా పనిచేస్తూ ఉన్నాము, మాకు జీతాలు ఇప్పటివరకు పెంచలేదు,మేము చేసే పని ఒత్తిడి పెరిగింది, పని గంటలు పెరిగినాయి, కానీ మాకు జీతాలు పెంచలేదు కావున మేము , , నిరవేదిక సమ్మె చేస్తున్నాము, కంపెనీ యజమాన్యానికి అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదు, కంపెనీ యాజమాన్యం మా కార్మికులతో చర్చలు జరపాలని, మీడియా ద్వారాతెలిపినారు.
ఈ నిరవధిక సమ్మెలో దాదాపు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09:** లక్ష్మీదేవిపల్లి మండలం లోని మైలారం గ్రామం నందు గురువారం వాలీబాల్ పోటీలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందిస్తాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర ధృడత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దీటి లక్ష్మీపతి, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి దారా శ్రీనివాస్, జలీల్ పాషా, కోడి లింగయ్య, మాజీ సర్పంచ్ లు కారం జనార్ధన్, జోగా రాజబాబు, బైకానీ కృష్ణ, పారిపర్తి రాజు, మారినేని మాధవరావు, నరేష్, లాలు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.



రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల సంక్షేమానికి కట్టుబడి వున్న ప్రభుత్వం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తల్లాడ మండలం పరిధిలోని గంగదేవి పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యాలయం భవనం, గోదాము ప్రారంభోత్సవ సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించగా, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తోపాటు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు చేపట్టారన్నారు. ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ, క్వింటాలుకు 500 రూపాయల బోనస్, త్వరలో ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా వంటి రైతు శ్రేయస్సు కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వానికి రైతులు సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల కోరారు.
ఈ కార్యక్రమాల్లో సొసైటీ అధ్యక్షులు వీరభద్రరావు, ఖమ్మం డి సి ఓ జి గంగాధర్, డిసిసిబి సీ ఈ ఓ, డి సి ఎం ఎస్ బిజినెస్ మేనేజర్ కే సందీప్, రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్లు తమ కర్తవ్యాన్ని బాధ్యతయుతంగ నిర్వర్తించాలి.

- **జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,**
పారాలీగల్ వాలంటీర్ల రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో న్యాయమూర్తి జి.భానుమతి గురువారం ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ సమాజం లో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న వృద్ధాశ్రయం మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ మాట్లాడుతూ ప్రతి పేదవారికి న్యాయం అందలేదని బాధపడకూడదు అని సత్వర న్యాయం కోసం పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ చట్టాల పట్ల న్యాయ అవగాహన కల్పించిన న్యాయవాదులు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి నిరంజన్ రావు, న్యాయవాదులు జి. రామచంద్ర రెడ్డి, మరపాక రమేష్ షాజహాన్ పర్వీన్, జి.సునంద, మెండు రాజమల్లు, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్స్ జి.నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ, వర ప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో" ప్లాస్టిక్ ఫ్రీ ఛాలెంజ్ " ప్రారంభం.

**ప్లాస్టిక్ ఫ్రీ ఛాలెంజ్ సెల్ఫీ స్టాండ్ ని ప్రారంభించిన ఈవో రమాదేవి.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,** 2018 నుంచి భద్రాచలం పట్టణం లో మరియు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న జే.డీ ఫౌండేషన్ ని అభినందించారు, భద్రాద్రి దేవస్థానం ఈవో రమాదేవి.ఈ మేరకు ముక్కోటి సందర్భంగా జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వారి సహకారంతో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నిషేధం చాలెంజ్ అనే సెల్ఫీ పాయింట్ ని దేవస్థానం ప్రాంగణంలో ఈ.వో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి దేవస్థానం కూడా సహకరిస్తుందని ఇప్పుడున్న కాలానికి అనుగుణంగా విన్నూత్న పద్ధతిలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ఆకట్టుకుందని తెలిపారు. దేవస్థానం గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీస్టాండ్ ని పలువురు భక్తులు, ప్రజలు అధికారులు సెల్ఫీలు తీసుకుని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా జెడి ఫౌండేషన్ కన్వీనర్ మురళీ మోహన్ ఈవో, అధికారులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ హన్సి, కడాలి నాగరాజు, యూసఫ్ మియా, అంబికా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ 24 తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 09.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
న్యూస్ 24 తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య చేతుల మీదుగా గురువారం రోజున ఆవిష్కరించారు.
అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నది న్యూస్ 24 తెలుగు దినపత్రిక అని అన్నారు.
ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో న్యూస్ 24 తెలుగు దినపత్రిక ముందుందన్నారు.
ఈకార్యక్రమంలో న్యూస్ 24 తెలుగు రిపోర్టర్ పోలేపాక బిక్షపతి,ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనె మూతల విమల వెంకటేష్, పిఎ బలరాం,మాజీ మార్కెట్ డైరెక్టర్ మునుకుంట్ల అశోక్ గౌడ్, మురళి ముదిరాజ్,యాది మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం.

● స్కిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** వలిగొండ మండల కేంద్రంలోని స్కిడ్ స్వచ్ఛంద సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు హెచ్ఐవి ఎయిడ్స్ పైన వలిగొండలోని %వామీచీూ% కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈయొక్క కార్యక్రమంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది. ఓ ఆర్ డబ్ల్యు చామంతి, గౌర్ర సంతోష మరియు యూనియన్ అధ్యక్షులు కొక్కల సత్తయ్య, గుండు వెంకటేష్, గంగారం రమేష్,కూర వెంకటేష్,మైలారం నర్సింహ,%వీణ%ముబిన్, తోట రాములు,కనకబోయిన రఘుపతి, మైసోళ్ల వెంకటేశం,జెట్ట సత్యం,పబ్బు నాని,కొమ్మగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం.

● 'కార్పొరేషన్' ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుంది : పల్లపోతు సాయి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,** పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీ లతో కార్పొరేషన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిందేనని, కార్పొరేషన్ ఏర్పాటుతో అభివృద్ధిలో తడబడుతున్న కొత్తగూడెం ప్రాంతం మరింత అభివృద్ధి సాదిస్తుందని యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పల్లపోతు సాయి అన్నారు. పట్టణంలోని పెద్ద బజారులో మర్చంట్ అసోసియేషన్, ఏఐటీయూసీ అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూనంనేని సాంబశివరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు కొత్తగూడెం ప్రాంత ప్రజలకు, వ్యాపారులకు ఊహించని కానుకని, అభివృద్ధి కాముకుడు కూనంనేని ముందుగాని అలోచించి కార్పొరేషన్ సాధించి పెట్టాడని తెలిపారు. అనతికాలంలో కొత్తగూడెం ప్రాంతం నగరాలకు ధీటుగా అభివృద్ధి సాదిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో విమానాశ్రయం, హరిత హెుటల్ అందుబాటులోకి రానున్నాయని ఇది మరింత అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చారుగుండ్ల మురళి, ప్రేమ్ కుమార్ కాండేల్వాల్, దామోదర్ దాస్ అతసీనియా, మనీష్ అగ్రవాల్, పల్లపోతు శ్రీనివాస్, కాపుగంటి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, మొగలి తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి .

● యూత్ అధ్యక్షులు జక్క జంగారెడ్డి కంచనపల్లి గ్రామం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** జక్కజంగారెడ్డి యూత్ అధ్యక్షులు విలేకరులతో మాట్లాడుతూ,
రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.
రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.
గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని.
ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో
తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని, జక్క జంగారెడ్డి యూత్ అధ్యక్షులు అన్నారు.
రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలోనిప్పులు పోసుకుంటున్నారు.
బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని, జక్కజంగారెడ్డి యూత్ అధ్యక్షులు ,అన్నారు.

# రైతు సంక్షేమమే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం .

● మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, వెల్వర్తి గ్రామం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** మాజీ ఉప సర్పంచ్ ఉక్కుర్తి స్వామి , విలేకరులతో మాట్లాడుతూ,
రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.
రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.
గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని.
ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో
తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని ఉక్కుర్తి స్వామి అన్నారు.
రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, మాజీ ఉప సర్పంచ్ ఉక్కుర్తి స్వామి అన్నారు.



## ప్రజా శ్రేయస్సు కై పోలీస్ శాఖలో కొత్త మార్పు..



● "పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం."
● "ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం."
● "ఏటూరు నాగారం. %ఞూా% ఆధ్వర్యంలో స్కానర్ కార్డ్ ఆవిష్కరణ"

**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్".** తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు.
డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా. తెలంగాణ పోలీస్. సేవలపై. ప్రజల అభిప్రాయం. సేకరణ. పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు..
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం. క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమ తమ అభిప్రాయాలను. క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు.
ప్రజా సమస్యలే పరిష్కారం ద్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏటూరు నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## శ్రీ స్వామి వివేకానంద భయంతోత్సవాలు ప్రారంభం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 09 :** శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు నిర్వహించనున్నారు. ఈరోజు గాయత్రి హెూమంతో జయంతోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ జయంతోత్సవాల ప్రారంభానికి ప్రముఖ సంఘ సేవకులు ఎం . సత్యనారాయణ రాజు , వేణుగోపాల్ పాల్గొని శ్రీ స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస, శారదా మాత చిత్రపటాలకు పూలను సమర్పించారు. అనంతరం డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం అప్పలాచారి కూటమి బృందం వారిచే సంకీర్తన నామాలతో పాటు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, ప్రతి మనిషిలోనూ జ్ఞానం ఉంటుందని దాన్ని బయటికి ప్రదర్శించగలిగితే అందరిలోనూ దైవత్వం ఉంటుందని ఇది శ్రీ స్వామి సందేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీ స్వామి వివేకానంద వేషధారణలో అలంకరింప చేశారు. వరుసగా ఐదు రోజులు అన్నదాన కార్యక్రమాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సి హెచ్ . ఎల్లాజీ, నల్ల రాజు, దానయ్య, భానోజీ రావు, మరియు సంస్థ మహిళా సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అలల ఊయలపై భద్రాద్రి రాముడు ..!!

● అపురూపం రాములోరి జలవిహారం
● సీతారాముల జలవిహారం ముగ్ధ మనోహరం...!
● భాజా భజంత్రీల సందడి...!
● వేద ఘోష పరిమళాలు...!
● మిరిమిట్లు గొలిపే వెలుగు జిలుగులు...!
● అశేష భక్తజన సందోహం...!
● 'హైలెస్సో హైలెస్సా' అంటూ ఆ చూడాముచ్చటైన జంట నదీ విహారం...!
● జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు...!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 09,** శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం కనులారా వీక్షించిన భక్తజనం .... ఆబాలగోపాలాన్ని మైమరిపించిన తెప్పోత్సవం

**దక్షిణ అయోధ్య భద్రాచలం మురిసి మెరిసింది...!**

భద్రాచలం మహా పుణ్యక్షేత్రం. పుణ్య తీర్థం కూడా. ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహెూత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండుగగా, కమనీయంగా, రమనీయంగా నిర్వహించారు.
దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాల తో ఊరేగింపుగా పవిత్ర గౌతమీనది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుముట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడాముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జలవిహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. బాణాసంచా సందడి భక్తులను అలరించింది.
పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ..జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి.
ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయ వేద పండితులు, ఉద్యోగులు,అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీని త్వరగా పూర్తి చేయండి...

● "ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి."
● "రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని కోరిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి.."



**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ యం కోదండ రెడ్డి కి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు గురువారం నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి పసుపు పరిశోధనా స్థానం సందర్శన కార్యక్రమంలో భాగంగా సాంబశివరెడ్డి కోదండ రెడ్డితో భేటీ అయి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు రైతు రుణమాఫీ పూర్తికాక రైతాంగం అనేక ఆర్థిక కష్ట నష్టాలను ఎదుర్కొంటుందని రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసేందుకు చివరి విడత నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఏటూరు నాగారం వద్ద స్పైస్ పార్క్ ఏర్పాటు చేసి సుగంధ పారిశ్రామిక వాడ ని అభివృద్ధి చేయాలని కోరారు త్వరలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లో పర్యటనకు రావాలని రైతు కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను సాంబశివ రెడ్డి కోరారు ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి సాంబశివరెడ్డి సుగంధ ద్రవ్యాలను బహుకరించారు అనంతరం తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డిని సాంబశివరెడ్డి కలిసి గోవిందరావుపేట తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ప్రాసెసింగ్ ప్లాంటు సందర్శణకు రావాలని అదేవిధంగా తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వరి విత్తన ఉత్పత్తి విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు స్పైసెస్ బోర్డ్ నిజామాబాద్ డిడి సుందరేషన్ విశ్రాంత డిడి డాక్టర్ గాది లింగప్ప తదితర అధికారులతో పాటు వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. ఈ చెక్కులను లబ్దిదారులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందజేశారు. మొత్తం 26మంది లబ్దిదారులకు రూ. 6.69 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# “భూభారతి”కి గవర్నర్ ఆమోదం

- వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ :-** చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు ఆమోదించిన నేపధ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని , ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రిగారికి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెవెన్యూ చట్టం – 2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు . భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్ధం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్దను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్దను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

## భద్రాచలం డిపో లో 45 వ వార్షికోత్సవ సంబరాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**భద్రాచలం ఆర్టిసి డిపో ఏర్పడి నేటితో 44 సంవత్సరాలు పూర్తి చేసుకొని 45 వ సంవత్సరం లో అడుగుడిన సందర్బంగా విశ్రాంత ఉద్యోగులు డిపో ముందు డి ఎం తిరుపతి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్బంగా విశ్రాంత ఉద్యోగులు గత స్మృతులను గుర్తు చేసుకొన్నారు. ఈ సందర్బంగా 09-1-1981 న భద్రాచలం డిపో ని ప్రారంభించిన ఉద్యోగులైన వెంపటి. రాజు, బొర్రా వెంకట నరసింహారావు, బత్తుల విశాలాంధ్ర బాబు లను డిపో మేనేజర్ తిరుపతి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీ ఐ గౌతమీ, ఎం ఎఫ్ శ్రీనివాస్, డిసి అల్లం నాగేశ్వరావు, ఎస్. ఎమ్ వీర వెంకన్న, విశ్రాంత ఉద్యోగులు, నారాయణ, వై వెంకటరావు, పి వెంకటరావు, మాధవరావు, మరియు కంట్రోలర్స్ మరియు విశ్రాంత ఉద్యోగులు ఎక్కువ సంఖ్య లో పాల్గొన్నారు.

## యగ్గడిగూడెం గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు ఉపరితల గని ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస గ్రామమైన యగ్గడిగూడెం నందు గురువారం సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది..

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల ప్రాజెక్ట్ ప్రభావిత మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో యగ్గడిగూడెం నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు మరియు కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు కలిపి మొత్తం 162 మందిని సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యురాలు సులోచన గ్రామస్తులను పరీక్షించి ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడంతో పాటు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందని అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఆర్. అనంత లక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది రాము, విజయ్, యగ్గడిగూడెం ఆశ వర్కర్ సరిత, గ్రామ పెద్ద కృష్ణార్జున్, యగ్గడిగూడెం యువకులు సంపత్ మరియు సందీప్, ఎండి యౌసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బొమ్మల కొలువు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించ బడినది. వేడుకల సందర్భంగా ఇల్లందు క్లబ్ ఆవరణ పచ్చని తోరణాలతో, ఆకర్షణీయమైన రంగవల్లుల తో, విద్యుత్ దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపింప చేసింది. ముఖ్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతి లింగాలు ఎంతో భక్తి పారవర్శ్యమ్ కలిగించాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమనికి గౌరవ అతిధులుగా పాల్గొన్న హరిణి సత్యనారాయణ మరియు జి సునీత వేంకటేశ్వర రెడ్డి, మణుగూరు ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ ముందుగా ద్వాదశ జ్యోతి లింగాలు ప్రతిమలకు సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసే పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం ఈ వేడుకకు విచ్చేసిన మహిళలను ఉద్దేశించి దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ.... మన దేశ సాంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి. మా మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సబ్యులు ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల లో భాగంగా బొమ్మల కొలువును ఎంతో చక్కగా తీర్చిదిద్దడం అనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఇల్లందు లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సొంత పనులను సైతం పక్కన పెట్టి ఎంతో శ్రద్ధాసక్తుల తో, భక్తి భావంతో ఈ బొమ్మల కొలువును కళాత్మకంగా, నయనానందకరంగా తీర్చిదిద్దడం జరిగింది అన్నారు.

అనంతరం గౌరవ అతిధిగా పాల్గొన్న హరిణి సత్య నారాయణ మరియు జి సునీత వేంకటేశ్వర రెడ్డి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ.. ముఖ్యంగా దేశంలోనే ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్న బొమ్మల కొలువు లాంటి వేడుకలను, అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాలను ఆచరిస్తూ వాటిని ముందు తరాల వారికి పరిచయం చేయడంలో మహిళలలో ముఖ్య భూమిక పోషిస్తున్నారనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ బొమ్మల కొలువును ఎంతో అద్భుతంగా ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా దేవత మూర్తుల ప్రతిమలతో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతి లింగాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ప్రత్యేక శ్రద్ధతో ఎంతో శ్రమతో కనుల పండుగగా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులను ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరిగా ఈ వేడుకలో భాగంగా నిర్వహించబడిన ముగ్గుల పోటీలు విజేతలైన మహిళలకు అలాగే చక్కటి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన మహిళలకు, యువతులకు జ్ఞాపికలు అందజేశారు.

అనంతరం ఈ బొమ్మల కొలువు వేడుకకు విశిష్ట అతిధిగా పాల్గొన్న మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... మనం ఏ ప్రాంతంలో వున్నా, మన జీవితాలు ఎంత బిజీగా గడుపుతున్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం మన అందరి సైతిక భాధ్యత. ఈ భాధ్యత నిర్వాహణలో మహిళలు ఎల్లప్పుడు ముందుంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా చురుగ్గా పాల్గొంటూ మన సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు మధురవాణి పాలెం రాజు, ఇల్లందు వీరియో సేవ అధ్యక్షురాలు వీసం రమ కృష్ణయ్య, ఇల్లందు లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ దుర్గం సుమతి రామచందర్, కమిటీ సభ్యులు కవిత వీరభద్రుడు, వి.హారతి, శ్రీదేవి, స్వాతి, సరిత , లక్ష్మి , డిజిఎం (ఫైనాన్స్) ఎం.అనురాధా మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఎస్ ఓ టు జి ఎం డి.శ్యామ్ సుందర్, పిఓ – పికేఓసి లక్ష్మీపతి గౌడ్, ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు, పిఓ– ఎంఎస్ఐఓసి శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు , ఇతర ఉన్నత అధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించి అయిత పరంజ్యోతి



**జనవరి 09 (సి కె న్యూస్) చేగుంట:**దశదినకర్మ కోసం బియ్యం అంద చేసిన అయిత పరంజ్యోతి, చేగుంట. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి రామచంద్ర%శీ% మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి రామచంద్రం దశదినకర్మ కోసం 50 కేజీల బియ్యం అందజేశారు. రామచంద్రం మరణించిన రోజు ఖర్చుల నిమిత్తం మూడు వేల రూపాయలు అందజేసిన పరంజ్యోతి దశదిన కర్మ కోసం 50 కిలో బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి తో పాటు సొసైటీ డైరెక్టర్ రఘురాములు బాసం రాజుశెట్టి, లక్ష్మణ్,రాము,ఉప్పరి సూరి,ఉప్పరి సురేందర్,ఉప్పరి మహేష్, ఉప్పరి రవీందర్, శ్రీనివాస్, ఆంజనేయులు, ప్రవీణ్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు,

## 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్సైట్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:-** ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే %ఱఅసఱతీఱఎఎఱఅస్త్రీబ్.వశ్రీఱఅస్త్రఱఖ.స్త్రశీజ.ఱఅ% కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పధకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మొదటి విడతలో నివాసస్దలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్దలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం .

జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి సంఘం గ్రామం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ .

కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి ,విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.

రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.

గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని.

ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని ఉక్కుర్తి స్వామి అన్నారు.

రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, బద్దం సంజీవరెడ్డి అన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి

**సికె న్యూస్ ప్రతినిధి,పాల్వంచ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని గురువారం సందర్శించారు. భద్రాచలం ముక్కోటి దర్శనానికి వెళ్తూ మార్గ మధ్యలో పాల్వంచలో ఆగారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మాధురిని ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన అడపా అనిల్..



**తల్లాడ, జనవరి 9 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):** తల్లాడ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నాయకులు, యువకులు సన్మానించారు. నూతనకల్లు గ్రామంలో ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, వరికొల్లి వంశీ, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేసిన ఆత్మకూరు పత్రిక విలేకరులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** ఆత్మకూరు (ఎం),జనవరి 09: యాదాద్రి భువనగిరి జిల్లాదఆత్మకూరు (ఎం) మండలం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కలిసిన ఆత్మకూరు జర్నలిస్టులు అనంతరం మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలంలో స్థలం కేటాయించలని మిగిలిన జర్నలిస్టు లకు కూడా ప్లాట్లు ఇవ్వాలని కోరి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో దండు ప్రసన్న మేడి శ్రీను షేక్ అజీజ్ యాట ప్రవీణ్ రచమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే..



**తల్లాడ జనవరి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలో గురువారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రగమయి దయానంద్ సుడిగాలి పర్యటన చేశారు. సందర్భంగా పలు గ్రామాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గొల్లగూడెం గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన, తల్లాడ ఎస్సీ కాలనీలో గేదెల కొట్టానికి ప్రారంభం, తల్లాడలోని మల్లారం రోడ్లు పలాభివృద్ధి కార్యక్రమాలకు, తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో ఫౌంటెన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా తల్లాడ మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యే. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, గోవిందు శ్రీనివాసరావు, జక్కంపూడి కిషోర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కలకొడిమ ఆలయంలో నవగ్రహాల నిర్మాణానికి 30వేలు వితరణ..

దాతలను సన్మానించిన ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు దంపతులు..



**తల్లాడ జనవరి 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో కలకొడిమేశ్వర రామాలయంలో నవగ్రహాల నిర్మాణానికి గురువారం దాతలు వితరణ అందించారు. కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం రాఘవరెడ్డి, వాణి దంపతుల కుమార్తె ప్రముఖ ఎన్నారై భావన 30వేలు వితరణ అందించారు. ఈ నగదును ఆలయ కమిటీ చైర్మన్ దిరిశాల దాసురావు, తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల దంపతులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాసురావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ముందుకొచ్చిన దాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని కోరారు. అనంతరం దాతలను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిరిశాల చిన్న నరసింహారావు, చింతనిప్పు భద్రయ్య, షేక్ హుస్సేన్, దిరిశాల వెంకటయ్య, వద్దే కృష్ణవేణి, చెరుకుమల్లి పుష్పావతి, వద్దే వెంకటయ్య, యలుగోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 09,**
జిల్లా కోర్టు భవన ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగినది. మహిళా న్యాయ వాదులు, న్యాయ శాఖ మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కోలహాలాన్ని వారం రోజుల ముందే ప్రతిబింబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టులో ముగ్గుల పోటీల విజేతలను ప్రకటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, న్యాయ మూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కే సాయి శ్రీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, అత్తలూరి మనోరమ, జీకే అన్నపూర్ణ, ఎస్. భానుప్రియ,మీనా కుమారి, సీనియర్,జూనియర్ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి విగ్రహానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**తల్లాడ, జనవరి 9 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహానికి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భూమి పూజ చేశారు. తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో కూడలి రావిచెట్టు వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి తనయుడు ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పినపాక నుండి బిల్లుపాడు వరకు ర్యాలీగా నిర్వహించి పూలతో మంత్రికి స్వాగతం పలికారు. మంత్రితోపాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామినేని రామ అప్పారావు, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూరు (ఎం),జనవరి 09:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఆత్మకూరు (ఎం) మండల కేంద్రలో రూ.1.75కోట్ల నిధులతో మెయిన్ రోడ్డు నుంచి హైస్కూల్ వరకు డబుల్ రోడ్డు, ప్రైమరీ స్కూల్ దగ్గర రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మరియు ఆత్మకూరు మోరిపిరాల సమీప బిక్కేరు వాగులో చెక్ డ్యాం లు ప్రారంభించారు మోరిపిరాల కాల్వపల్లి సింగారం వరకు బీటీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన అందరికి ఇస్తామని ప్రతి రైతుకు రైతు భరోసా వస్తదాని ప్రతి ఊరికి మిగిలిన సీసీ రోడ్లు పనులు చేస్తానని ఈ నెల 26 నుండి రేషన్ కార్డ్ అర్హులైన వారందరికీ ఇస్తామని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా ఇన్స్పెక్షన్ చేసిన విద్యాశాఖ అధికారి సత్యనారాయణ గారు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ గారు %గ్లాసూ% కూరెళ్ళ పాఠశాలను ఆకస్మికంగా ఇన్స్పెక్షన్ చేసి పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ కావడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం కూడా చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ గారు మరియు ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరూ కూడా పేద పిల్లలే కావునా మంచిగా భోధన చేస్తూ వచ్చే సంవత్సరము ఎన్రోల్మెంటును రెండు వందలకు పైగా పెంచే విధంగా ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది.



# ప్రభుత్వ బడి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.....

- కోదాడ బాయ్స్ హై స్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ.....
- పబ్లిక్ ఎడ్యుకేషన్ ఈజ్ బెటర్ ఎడ్యుకేషన్......
- ప్రభుత్వ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం అభినందనీయం....
- కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్.




**కోదాడ జనవరి 9, సి కే న్యూస్** గురువారం నాడు 9/1/25 జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించి ఆవిష్కరణ చేయడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు. అర్హత అంకితభావంతో బోధన చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషితో నూతన సంవత్సరం క్యాలెండర్ రూపొందించి ఆవిష్కరణ చేయడం హర్షినియమని అభినందించినారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థుల సంపూర్ణ వికాసం జరుగుతుందని తెలిపారు.ఇదే స్ఫూర్తితో విద్యాబోధన చేసి విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ నేర్పాలని కోరారు. క్యాలెండర్లో ప్రభుత్వ బడుల సెలవులు, ఆప్షన్ హాలిడేస్, ప్రభుత్వ బడిలో ఉన్నటువంటి సౌకర్యాలు, ప్రత్యేకతలను తెలియజేస్తూ క్యాలెండర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని అని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్క విద్యార్థికి క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## షార్ట్ డ్రెస్లో ఆరియానా

# ఎక్స్పోజింగ్

ఒకప్పుడు తెలుగు తెర పై లోకల్ అమ్మాయిల కు అవకాశాలు దొరకాలంటే చాలా కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం చాలా మంది యువతులు సినిమాల్లోనో షోలలోనో సీరియళ్లలోనో అవకాశాలు దక్కించుకుంటోన్నారు. అలాంటి వారిలో బోల్డు బ్యూటీ ఆరియానా గ్లోరీ ఒకరు. సెన్సేషనల్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ పుణ్యమా అని ఈ అమ్మడు అప్పట్లో ఫుల్ ఫేమస్ అయింది. మొదట్లో యూట్యూబ్ యాంకర్ గా చేసిన ఆరియానా గ్లోరీ.. బిగ్ బాస్ నాలుగో సీజన్ లోకి కంటెస్టెంట్గా వెళ్లి మరింత సెన్సేషన్ అయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా దూసుకుపోతోన్న ఈ పిల్ల.. వరుసగా సినిమా షోలు చేస్తూ సత్తా చాటుతోంది. ముఖ్యంగా బిగ్ బాస్ బజ్ బిగ్ బాస్ నాన్ స్టాప్ బీబీ జోడీ షోల తో ఆరియానా గ్లోరీ తన క్రేజ్ను రెట్టింపు చేసుకుందని చెప్పుకోవచ్చు. కెరీర్ పరంగా సక్సెస్ఫుల్ గా దూసుకుపోతోన్న ఆరియానా గ్లోరీ.. సోషల్ మీడియాలోనూ అదే రీతిలో హడావిడి చేస్తోంది. ఇందులో భాగంగానే నిత్యం ఈ అమ్మడు ఫోటోనో వీడియోనో రీల్నో



ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేస్తూనే ఉంటోంది. దీంతో ఈ బోల్డు పాప క్రేజ్ రెట్టింపు అవడంతో పాటు తరచూ ఆమె పేరు మారుమ్రోగు తోంది. దీనివల్ల ఆమె కు కెరీర్ పరంగా లాభం చేకూరుతోంది. తాజాగా ఆరియానా గ్లోరీ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని ఘాటు ఫొటోల ను షేర్ చేసింది. వీటిలో ఈ డేరింగ్ అండ్ డాషింగ్ పోరి బ్రాతో పాటు మినీ స్కర్టును ధరించింది. ఫలితంగా ఈ పిక్స్లో ఆరియానా ఎద నాభి తొడ భాగాలు బాగా హైలైట్ అవుతోన్నాయి. ఫలితంగా వీటికి నెటిజన్లు అదిరిపోయే స్పందనను అందిస్తున్నారు. దీంతో ఈ పిల్ల ఫొటోలు విపరీతంగా వైరల్ గా మారాయి. ఇక ఆరియానా గ్లోరీ షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్లు ఫిదా అవడంతో పాటు తమకు తోచిన విధంగా కామెంట్ల ను కూడా చేస్తోన్నారు. అందులో ఒకరు 'ఏంటి పిల్లా? జనాలు చచ్చిపోతున్నారు. గ్యాప్ ఇవ్వు కొంచెం' అని కామెంట్ చేయగా.. 'శవాలు మీద పేలాలు ఎరుకునే జీవితం ఏలాంటిదో.. ఇలా ఒళ్ళు చూపించుకొని బ్రతకడం కూడా అలాంటిదే' అని మరొకరు అన్నారు.

## యువ నటులు వరస్ట్.. పాత తరమే బెస్ట్..

# హీరోయిన్ కామెంట్



పరిశ్రమలో పురుషాధిక్యాన్ని ప్రశ్నించే కథానాయికల్లో మలయాళీ కథానాయిక పార్వతి తిరుమోతు పేరు రెగ్యులర్ గా వినిపిస్తుంది. వీలున్న ప్రతి వేదికపైనా మేల్ డామినేషన్ ని నిలదీసేందుకు పార్వతి వెనకాడరు. గతంలో హేమ కమిటీ ఆరోపణల అనంతరం అమ్మా (మలయాళ ఆర్టిస్టుల సంఘం) అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన సూపర్ స్టార్ మోహన్ లాల్ ని కూడా పార్వతి వదిలిపెట్టలేదు. అంత పెద్ద హీరోపైనా ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు యువతరం నటీనటులపై ఓ ఈవెంట్లో ఈ భామ చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో హాట్ టాపిగ్గా మారాయి. ఇంతకీ పార్వతి ఏమని కామెంట్ చేసారు? అంటే.... పాత తరం తారలతో పోలిస్తే నేటితరం నటీనటులు వరస్ట్ అని పార్వతి వ్యాఖ్యానించారు. మలయాళ యువ నటులు సోమరితనం, నిరాశను ప్రదర్శిస్తారని విమర్శించారు. వయనాడ్ లిటరేచర్ ఫెస్టివల్లో పార్వతి మాట్లాడుతూ.. యువ నటులకు ఇండస్ట్రీ లో ఏం జరుగుతుందో అంతా తెలుసు కానీ అసమాన అవకాశాల కారణంగా అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. సాహితీ ఉత్సవంలో ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్తో మాట్లాడిన పార్వతి తిరువోతు ప్రస్తుత తరం నటీనటుల వైఖరి చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. పాత తరం పితృస్వామ్య వ్యవస్థ స్త్రీద్వేషంతో ప్రభావితమవుతుండగా, యువ తరం నటులు కొన్ని ఇతర కారణాల వల్ల నిరాశకు గురవుతున్నారని అన్నారు. పాత తరం అనుభవిస్తున్న ప్రయోజనాలను అందుకోలేక నేటితరం నిరాశకు గురవుతున్నారని వ్యాఖ్యానించారు.

"ఆల్ఫా మగ భావనలతో కొన్ని పెద్ద సినిమాలు తీసారు .. మహిళల గురించి పాత భావనలను తిరిగి తీసుకురావడానికి ఇలాంటివి తీసారు" అని పార్వతి తిరువోతు అన్నారు. తాను గతంలో ఓ సినిమా చూశానని, భవిష్యత్ లో మళ్లీ ఇలాంటి వారితో కలిసి పనిచేయాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందానని వ్యాఖ్యానించారు. కొన్ని హై బడ్జెట్ చిత్రాలు పురుషాధిక్యాన్ని ప్రదర్శించి, స్త్రీద్వేషాన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నాయని తన స్పీచ్ లో హైలైట్ చేసారు పార్వతి. మలయాళ బ్యూటీ పార్వతి తిరుమోతు ఇటీవల తంగలన్ చిత్రంలో కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.

## సంయుక్త మీనన్ అద్భుతమైన

# లుక్స్



# టాలీవుడ్ లో బాలీవుడ్ భామల గుసగుస!



అలియాభట్ టాలీవుడ్ ఎంట్రీతో సీన్ ఏ రేంజ్ లో టర్న్ అయిందో చూస్తూనే ఉన్నాం. 'ఆర్ ఆర్ ఆర్' తో అమ్మడికి ఎనలేని గుర్తింపు దక్కింది. పాన్ ఇండియాలో ఓ వెలుగు వెలిగింది. మళ్లీ మళ్లీ తెలుగు సినిమాల్లో నటించాలి అన్న ఆసక్తిని పెంచింది అలియాభట్. కానీ బాలీవుడ్ కమిట్ మెంట్ల కారణంగా చేయలేని పరిస్థితి. ఆమెని చూసి బాలీవుడ్ నుంచి ఏకంగా స్టార్ హీరోయిన్లే దిగిపోతున్నారు. ఇప్పటికే 'ప్రాజెక్ట్- కె' లో దీపికా పదుకొణే నటిస్తుంది. ఆమెతో పాటు దిశా పటానీ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజెర్' లో కియారా అద్వానీ నటిస్తుండగా.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమాతో జాన్వీ ఎంట్రీ ఇస్తుంది. ఇంకా గేట్లు తెరవాలే గానీ యంగ్ హీరోయిన్లు సారా అలీఖాన్..పరిణితి చోప్రా లాంటి వారు పరిగెత్తుకొచ్చేయాలని చూస్తున్నారు. గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాని కూడా తీసుకురావాలని మరోవైపు సీరియస్ ప్రయత్నాలు సాగిస్తున్నాడు ప్రశాంత్ నీల్. ఇలా టాలీవుడ్ లో బాలీవుడ్ భామల వేగం పెరుగుతుంది. వీళ్లందరికీ టాలీవుడ్ నిర్మాతలు అధిక పారితోషికం ఇచ్చి మరీ తీసుకొచ్చారు.

బాలీవుడ్ లో చెల్లించే దానికంటే రెండు రూపాయలు ఎక్కువగా ఇచ్చి దిగుమతి చేసారు. ఇక్కడ సినిమా హిట్ అయితే గుర్తింపు తారా స్థాయికి చేరుతుంది! అన్న ఉత్సాహంతోనూ భామలు ఎంట్రీ ఇస్తున్నారు. మొదట్లో ఎందుకులే టాలీవుడ్ కి అనుకన్నా! ఇప్పుడు ఇదే బెటర్ గా ఉందన్న గుసగుస తెరపైకి వస్తుంది.

పాపులర్ బ్యూటీలకు ఇక్కడ ప్రత్యేకమైన గుర్తింపు ఉంటుంది. గౌరవ-మర్యాదలు గొప్పగా దక్కుతాయి. కాస్టింగ్ కౌచ్ లాంటి వి ఉండవు. సినిమా మొదలైన దగ్గర నుంచి ముగించి వెళ్లే వరకూ ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. ఇక్కడున్నంత కేరింగ్ ఇంకే భాషలోనూ ఉండదు అనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి సమీకరణాలే సొంత పరిశ్రమపై బాలీవుడ్ బామల్లో అసంతృప్తి జ్వాలని రగిల్చినట్లు వినిపిస్తుంది. లోలోపల బాలీవుడ్ పై ఉన్న అక్కసునంతటిని వెళ్లగక్కుతున్నారుట. ఇంతకాలం మంచి వేదికని మిస్ అయ్యాం అనే భావనలో ఉన్నారుట భామలంతా.